10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

శుక్రవారం | 7 ఫిబ్రవరి 2025 | పేజీలు 8




సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో ఎస్‌డిఎఫ్ నిధుల సీసీరోడ్డు నిర్మాణం.. ఫైల్‌ఫోటో..



2023 అక్టోబర్ నెలలో సీసీరోడ్డుకి శంకుస్థాపన శిలాపలకం..ఫైల్‌ఫోటో..



2023 అక్టోబర్ 7న శిలాపలకతో శంఖుస్థాపన.. ఫైల్‌ఫోటో..



227 లో సీసీరోడ్డు పనుల సందర్భంలో తీసిన.. ఫైల్‌ఫోటో..

**సిడిపి నిధులు దుర్వినియోగం పార్ట్-3..**

# 227 ప్రభుత్వ భూమిలో...

# "ఎస్‌డిఎఫ్" నిధుల సీసీరోడ్డు

## కమ్మ సంఘం సేవాసమితి ఫంకన్ హాల్ వరకు రూ.60 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణం..

- దుండిగల్ మండలం బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227లో ప్రభుత్వ భూమి 353.35 ఎకరాలు..
- గత ఇరవై ఏళ్ళుగా హైకోర్టు పరిధిలోనే ఉన్న ప్రభుత్వ భూమిలో అధికారుల సమన్వయంతో సీసీరోడ్డు..
- 2023 ఏప్రిల్ 29న అప్పటి కలెక్టర్ అమోయ్ కుమార్ ఎస్‌డిఎఫ్ నిధుల ప్రొసీడింగ్‌లో 57 పనులు..
- నియోజకవర్గం మొత్తం 57 పనుల్లో సీరియల్ నెం. '31'లో రూ.60 లక్షలు కేటాయింపు..
- 227 ప్రభుత్వ భూమిగా పేర్కొనకుండా జాగ్రత్త వహించి ప్రతిపాదనలు పంపిన పంచాయతీరాజ్..
- 2023 అక్టోబర్ 7న 227 ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డుకి శిలాపలకంతో ఎమ్మెల్యే శంకుస్థాపన..
- వెంటనే సీసీరోడ్డు పనులు నిలిపివేసిన అప్పటి తహశీల్దార్ టి.సుచరిత, ఆర్ఐ భారతి..
- అంతటితో నిలిచి పోయిన సీసీరోడ్డు పనులు.. 2024 జూలై 30న తెరపైకి మళ్ళీ సీసీరోడ్డు పనులు..
- ప్రస్తుత కలెక్టర్ గౌతమ్ పోట్రు బాధ్యతల అనంతరం
- ఈ సీసీరోడ్డుకి, కబ్జాదారులకు మహర్దశ..
- "పెన్ పవర్" దినపత్రికలో వరుస కథనాలతో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళినా..! చర్యలు శూన్యం..
- పెన్ పవర్ ప్రతినిధిపై అవగాహనా రాహిత్యంతో కేసు పెట్టించి సీసీరోడ్డు పూర్తి చేసిన అధికారులు..
- ఓ సామాజిక వర్గం వారు అయినందునే జిల్లా ఉన్నతాధికారి సహకరించారా..?

హైకోర్టు పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిలోని "కమ్మ సేవాసమితి ఫంక్షన్ హాల్‌ను" శుభకార్యాలకు అద్దెకు ఇస్తూ వ్యాపారం చేయడాన్ని నియంత్రించాల్సిన జిల్లా అధికార యంత్రాంగం.. సీసీరోడ్డు నిర్మించడానికి బాధ్యతా రహితంగా వ్యవహరించారా..? పంచాయతీరాజ్ శాఖ నుండి రూ.60. లక్షల ఎస్‌డిఎఫ్ నిధుల కేటాయింపులో పంచాయతీరాజ్" అధికారుల ప్రతిపాదనలే ప్రధాన కారణంగా స్పష్టమవుతుంది.. 2023-24 హయాంలో ఇద్దరు కలెక్టర్‌ల సమన్వయంతో, ప్రభుత్వ భూమిలో కబ్జాదారులకు సీసీరోడ్డు నిర్మించారు.. ఎస్‌డిఎఫ్ నిధుల కేటాయింపుకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధి హస్తంతో పాటు, ప్రతిపాదనలు మొదలు కొని సీసీరోడ్డు పూర్తయ్యే వరకు పంచాయతీరాజ్, స్థానిక తహశీల్దార్, ఇద్దరు కలెక్టర్‌లు ఉండటం గమనార్హం.. సీసీరోడ్డు వేసిన స్థలం పక్కనే సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డుకు ఇచ్చిన నోటీసులో "బహుదూర్‌పల్లి సర్వే నెం. 227 పోరంబోకు భూమి 353.35 ఎకరాలు"గా పేర్కొన్న తహశీల్దార్ మతీన్..! తప్పుడు సీసీరోడ్డుపై చర్యలు తీసుకోక పోవడానికి కారణం..? కమ్మ సంఘం భవన్‌పై జిల్లా ఉన్నతాధికారి ప్రోత్సాహం ఏమైనా ఉందా..? నియోజకవర్గం అభివృద్ధి "స్పెషల్ డెవలప్‌మెంట్ నిధులు" రూ.60 లక్షలు, ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డుకి కేటాయించాల్సిన అవసరం ఏముంది..? ప్రభుత్వ భూములు కాపాడటానికా..? కబ్జాదారులతో అధికారులు చేతులు కలిపి, కాజేయడానికా..?అధికారులుగా అధికారం ఉంటే ఇలా "సిడిపి-ఎస్‌డిఎఫ్" నిధుల దుర్వినియోగానికి పాల్పడటం సబబేనా..?

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 6:

-2లో



సీసీరోడ్డు పనుల నాటి పాత చిత్రం..

## 227 ప్రభుత్వ భూమిలో.. అద్దెలు వసూళ్ళు..

### మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కి బహుదూర్‌పల్లి మాజీ సర్పంచ్ శివునూరి సుజాత ఫిర్యాదు..




- సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఫంక్షన్ హాల్ నిర్మించి అద్దెలు వసూళ్ళపై ఫిర్యాదు..
- హైకోర్టు పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిలో ఫంక్షన్ హాల్‌ను అద్దెకు ఇస్తూ డబ్బు సంపాదన..
- 2004 లో సర్పంచ్‌గా ఉన్నప్పుడే 227 ప్రభుత్వ భూమిని ఆక్రమించారని హైకోర్టులో రిట్‌పిటిషన్..
- అక్రమ షెడ్డుకు ఇచ్చిన నోటీసులో 227లో 353.35 ఎకరాలు పోరంబోకు భూమిగా పేర్కొన్న ఎమ్మార్వో..
- భూమి అసెస్మెంట్ చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా అద్దెలు వసూళ్లు చేస్తున్నట్లు ఫిర్యాదు..

-3 లో

## ఎగ్జామ్ సెంటర్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం

- కీలక నిర్ణయం తీసుకున్న తెలంగాణ ఇంటర్ బోర్డు
- తెలంగాణలో ప్రారంభమైన ఇంటర్ ఎగ్జామ్స్ హడావుడి
- ప్రాక్టికల్ ఎగ్జామ్స్ జరుగుతున్న సెంటర్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు
- థియరీ ఎగ్జామ్స్ జరిగే సెంటర్లో కూడా కెమెరాలు ఏర్పాటు చేస్తామన్న ఇంటర్ బోర్డు

-4 లో



# 227 ప్రభుత్వ భూమిలో.."ఎస్‌డిఎఫ్" నిధుల సీసీరోడ్డు..












పనులు చేస్తున్నప్పటి.. ఫైల్‌ఫోటో..

ఏదిఏమైనప్పటికీ బహదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిలో కబ్జాదారుల కోసం ప్రభుత్వ నిధులతో సీసీరోడ్డు నిర్మాణం చేపట్టి లక్ష్యాన్ని ఛేదించడంలో రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారుల హస్తం స్పష్టంగా కనిపిస్తుంది.. మరోవైపు ప్రభుత్వ భూములనే కాపాడే దిక్కు మొక్కు లేదు.. సిడిపి, ఎస్‌డిఎఫ్ నిధుల గురించి ఎవరు పట్టించుకుంటారని ఎద్దేవా చేసేవారు లేకపోలేదు.

## 227 ప్రభుత్వ భూమిగా పేర్కొనకుండానే ..! ఎస్‌డిఎఫ్ నిధులకి ప్రతిపాదనలు..

కబ్జాదారుల భవిష్యత్తు కబ్జాలను ప్రోత్సహించే విధంగా, సంబంధిత అధికారులు ఏమేరకు సహకరిస్తున్నారో చూడండి.. దుండిగల్ గండిమైసమ్మ మండలం బహదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిలో కబ్జాదారులే, అధికారులు చక్రం తిప్పుతున్నారా..? కమ్మ సేవాసమితి ఫంక్షన్ హాల్‌కి అక్రమ సీసీరోడ్డు నిర్మాణంలో ఏం జరిగింది..? ఎమ్మెల్యే నిధులు అయితే మాత్రం..! 227 ప్రభుత్వ భూమిగా పేర్కొన్నకుండానే..! సర్వే నెంబర్ చూపించకుండానే..! సంబంధిత అధికారులు ప్రతిపాదనలు పెట్టడం.. అధికారులు గుడ్డిగా వ్యవహరించారు.. గుంపులో గోవిందా అన్నట్టు నియోజకవర్గం అభివృద్ధి నిధుల్లో భాగంగా, "ఎస్‌డిఎఫ్" నిధుల ప్రతిపాదనల జాబితాలో, 227 ప్రభుత్వ భూమిని గాయత్రీ నగర్ పేరుతో పెట్టిన, కొందరు కరెప్షన్ అధికారుల చేతివాటానికి నిదర్శనం..! కేవలం ఫంక్షన్ హాల్ కోసమే, ఎస్‌డిఎఫ్ నిధుల కేటాయించి, అక్రమంగా సీసీరోడ్డు నిర్మించినట్లు స్పష్టంగా కనిపిస్తుంది..

- **మొదటి పేజీ తరువాయి**

రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవే ముంది.. అధికారులు, ప్రజాప్రతినిధులు కుమ్మక్కైతే కబ్జాదారులకు తిరుగేముంది..? ప్రభుత్వ భూములు కబ్జాచేసుకోవడానికి, "సిడిపి-ఎస్‌డిఎఫ్" నిధులు ఇంతగా దుర్వినియోగ పరుస్తున్నారని సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి.. దుండిగల్ గండిమైసమ్మ మండలంలో అధికారులు, ఉన్నతాధికారులు నిరూపిస్తున్నారు.. దుండిగల్ బహదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో..! అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు..


ఓవైపు సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిగా హెచ్చరిక బోర్డులు..! అక్రమ షెడ్లకు ఇచ్చిన నోటీసుల్లో 353.35 ఎకరాలు "పోరంబోకు" భూమిగా పేర్కొంటూ తహశీల్దార్ మతీన్ నోటీసులు.. 2022-23 లో ఇద్దరు తహశీల్దార్‌ల ధరణీ రిజిస్ట్రేషన్లు..! 2024 జనవరి 8 నుండి మేడ్చల్ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో అక్రమ రిజిస్ట్రేషన్లు..ఇదంతా 227 ప్రభుత్వ భూమిలో జరిగే కార్యకలాపాలు..

## ఇద్దరు కలెక్టర్‌ల హయాంలో ఎస్‌డిఎఫ్ నిధులతో.. ప్రభుత్వ స్థలంలో సీసీరోడ్డు పూర్తి..

2022 ఏడాది చివరలో సిడిపి, ఎస్‌డిఎఫ్ నిధుల ప్రతిపాదనలకు గాను..! 2023 ఏప్రిల్ 29న అప్పటి మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ ఐఏఎస్ రూ.10.50 కోట్లను..! 57 అభివృద్ధి పనులకు మంజూరు చేశారు.. కలెక్టర్‌కి 227 సర్కారు భూమిగా సమాచారం ఇచ్చారో..! ఇవ్వలేదో కానీ కలెక్టర్ జారీ చేసిన ప్రొసీడింగ్‌లో ఎక్కడా పేర్కొనలేదు.. 57 పనుల్లో సీరియల్ నెంబర్ "31"లో ఉన్నవివరాలను నేటి 'పెన్ పవర్' దినపత్రికలో చూడవచ్చు..227లో 353.35 ఎకరాలు పోరంబోకు భూమిగా నోటీసులు జారీచేసిన దుండిగల్ తహశీల్దార్ మతీన్..! అదే స్థలంలో పంచాయతీరాజ్ నుండి విడుదల చేసిన "ఎస్‌డిఎఫ్" నిధులు రూ.60 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనులు చేస్తున్నారని "పెన్ పవర్" దినపత్రికలో వరుస కథనాలు వచ్చినా చర్యలు తీసుకోలేదు.. ప్రజల ఆస్తులపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళినా అక్కడా చర్యల ప్రస్తావనేలేదు..








# 227 ప్రభుత్వ భూమిలో.. అద్దెలు వసూళ్ళు..

## మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కి బహదూర్‌పల్లి మాజీ సర్పంచ్ శివునూరి సుజాత ఫిర్యాదు..



బహదూర్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ (2004) శివునూరి సుజాత..

- సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఫంక్షన్ హాల్ నిర్మించి అద్దెలు వసూళ్ళపై ఫిర్యాదు..
- హైకోర్టు పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిలో ఫంక్షన్ హాల్‌ను అద్దెకు ఇస్తూ డబ్బు సంపాదన..
- 2004 లో సర్పంచ్‌గా ఉన్నప్పుడే 227 ప్రభుత్వ భూమిని ఆక్రమించారని హైకోర్టులో రిట్‌పిటిషన్..
- అక్రమ షెడ్డుకు ఇచ్చిన నోటీసులో 227లో 353.35 ఎకరాలు పోరంబోకు భూమిగా పేర్కొన్న ఎమ్మార్వో..
- భూమి అసెస్మెంట్ చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా అద్దెలు వసూళ్లు చేస్తున్నట్లు ఫిర్యాదు..



GOVERNMENT OF TELANGANA
(REVENUE DEPARTMENT)

Office of the Tahsil,
Gandimaisamma-Dundigal Mandal.

Dated:07.05.2024.

No.B/528/2024

NOTICE UNDER SECTION 7 OF
A.P. LAND ENCROACHMENT ACT III OF 1905


To
Kum. Gaddam Sahiti Reddy D/o. G.Surender Reddy

Whereas you are reported to be un-authorized occupation of the land specified in the scheduled below, which is the property of Government. You are hereby given notice that if you desire so you may, before show cause either in person or in writing before me/the Collector why you should not addition to the full assessment on the land under section (3) (1) of the Act to the rate prescribed by or under section 3 (ii) of the act to charged a penalty for such occupation under section 5 of Act III of 1905 or and be subjected to eviction from the land and things deposited there on under section 6 of the said Act.

| Name of Village | Sy. No. and Sub-Division | Description of land | Total extent Ac-gts., | Encroached extent Ac-gts., | Nature of Occupation |
|---|---|---|---|---|---|
| Bahadurpally | 227 | Poramboke | 353-35 | 400 sq.yds (approx) | (01) Shed |

In view of the above the Girdawar of this office are directed to service and to return the served copy.

Tahsildar,
Gandimaisamma-Dundigal Mandal.



Dated: 6/2/25

To,
The District Collector,
Medchal-Malkajgiri District.

Sub: Encroachment of Government land in Sy.No. 227 of Bahadurpally village, Gandimaissama-Dundigal Mandal, Medchal-Malkajgiri District., by Kammasangam who made function hall and collecting huge rents and making money from the Government land. – regarding.

* * *

Sir,

I, S. Sujatha W/o. S. Srihari (Ex-Sarpanch), R/o. Bahadurpally village, Gandimaissama-Dundigal Mandal, Medchal-Malkajgiri District., submit few lines for kind consideration as follows:

I submit that, the during my tenure Sarpanch of Bahadurpally village I have filed writ petition before Honurable High Court of A.P. vide W.P. No. 22900/2004 for illegal encroachment of Government land in Sy.No. 227/1 and this Hon'ble High Court categorically given directuion to the then Joint Collector, the said Joint Collector after duly enquiry by persuing al the documents and given observation vide proceeding No. E5/5365/2001 dated 09-09-2009 that is a Government land and no permissions will be given for any persons for constructions etc.

On perusal of proceeding No. B/528/2024 dated 05-07-2024 the Tahsildar of Gandimaissama-Dundigal Mandal, Medchal-Malkajgiri District., have issued a letter to Kum. Gaddam Sahiti Reddy stating that the land in Sy.No. 227 classified as Poramboke for the extent of Ac.353-35gts.


I further submit that, the above Kamma Function hall is a unauthorisedly, illegally amd construction and collecting huge amounts which contravents the provisions of (3) (1) and 3 (ii) of the land Assessment Act, and take immediate action to remove or dismental of illegal construction made over the land or to take possession of the said Function hall and old aged home by the Government and to deposit rents of the function hall remit to the Government treasury and no illegal construction or illegal establishment permitted as the Government is Universal land lord to take over the possession as the function hall.

### తహశీల్దార్ నోటీసులో 353.35 ఎకరాలు పోరంబోకు..

బహదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిలో గద్దం సాహితీ రెడ్డికి ఫైల్ నెం.నెం. B/528/2024 మే 7న జారీచేసిన నోటీసును.. E5/5365/2001 నాటి ప్రొసీడింగ్‌ను పరిశీలించిన తరువాతనే, దుండిగల్ మండలం తహశీల్దార్, గద్దం సాహితీ రెడ్డికి ఒక లేఖ జారీ చేశారని, అందులో 227 ప్రభుత్వ భూమి 353-35 ఎకరాలు పోరంబోకుగా తహశీల్దార్ నిర్ధారించారని సుజాత పేర్కొన్నారు..

పైన పేర్కొన్న కమ్మ సంఘం ఫంక్షన్ హాల్ అనధికారికంగా, చట్టవిరుద్ధంగా నిర్వహించి భారీ మొత్తంలో వసూల్ చేయబడిన నిర్మాణమని, ఇది భూమి అసెస్‌మెంట్ చట్టంలోని (3) (1) 3 (ii) నిబంధనలకు విరుద్ధంగా ఉందని ,ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని, లేదా ప్రభుత్వం పేర్కొన్న ఫంక్షన్ హాల్, వృద్ధాశ్రమాన్ని స్వాధీన పరచుకోవాలని కోరారు.. ఫంక్షన్ హాల్ అద్దెలను ప్రభుత్వ ఖజానాకు జమ చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 6:** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా గండిమైసమ్మ దుండిగల్ మండలం, బహదూర్‌పల్లి గ్రామ శివారు సర్వే నెం. 227లో ప్రభుత్వ భూమిలో కమ్మ సంఘం భవన్ ఫంక్షన్ హాల్‌ను నిర్మించి, భారీగా అద్దెలు వసూలు చేస్తున్నారని, ప్రభుత్వ భూమి నుండి డబ్బు సంపాదించడంపై బహదూర్‌పల్లి మాజీ సర్పంచ్ శివునూరి సుజాత మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు.. ఫిర్యాదులో పేర్కొన్న వివరాలు ఇలా ఉన్నాయి.. నా పదవీకాలంలో బహదూర్‌పల్లి గ్రామ సర్పంచ్‌గా 2004లో ఉన్నప్పుడు, హైకోర్టులో రిట్‌పిటిషన్ నెం. 22900/2004 ద్వారా దాఖలు చేశానని సుజాత పేర్కొన్నారు.. ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించినందుకు రిట్ పిటిషన్ దాఖలు చేయడంతో. హైకోర్టు ఆదేశానుసారం.. సర్వే నెం. 227/1 ప్రభుత్వ భూమిపై అప్పటి జాయింట్ కలెక్టర్, జగన్మోహన్ ఐఏఎస్ అన్ని పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి 09-09-2009 నాటి ప్రొసీడింగ్ నెం. E5/5365/2001 ద్వారా పరిశీలించి.. 227 మొత్తం పూర్తిగా ప్రభుత్వ భూమిగా నిర్ధారించిన జాయింట్ కలెక్టర్. ఎటువంటి అనుమతులు ఇవ్వబడవని ప్రొసీడింగ్ ద్వారా స్పష్టతను తెలిపారు..



In view of above I therefore request your good self kindly consider the above said matter and take immediate action to remove or dismental of illegal construction made over the land or to take possession of the said Function hall by the Government and old aged homes and to deposit rents of the function hall remit to the Government treasury and no illegal construction or illegal establishment permitted as the Government, in the interest of Justice and equity.

Thanking You Sir,

Your's faithfully,

S. Sujatha
S. Sujatha W/o. S. Srihari (Ex-Sarpanch), R/o. Bahadurpally village, Gandimaissama-Dundigal Mandal, Medchal-Malkajgiri District.

కలెక్టర్ కార్యాలయము
06 FEB 2025
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా. తెలంగాణ.

Copy to :
1. To Municipal Commissioner of Gandimaissama-Dundigal.
2. To Tahsildar of Gandimaissama-Dundigal Mandal.

OFFICE OF THE TAHSILDAR Date 6/2/2025
DT. 6/2/2025

# గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య

**మహబూబ్ నగర్ లో దారుణం**
**క్లాస్ రూంలో ఉరేసుకున్న స్టూడెంట్**
**హుటాహుటిన ఆసుపత్రికి తరలించిన టీచర్లు**

**హైదరాబాద్ పెన్ పవర్:**గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని క్లాస్ రూంలోనే ఉరి వేసుకుంది. తోటి విద్యార్థులు గమనించి టీచర్లకు చెప్పడంతో అంతా కలిసి హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే విద్యార్థిని చనిపోయిందని వైద్యులు వెల్లడించారు. మహబూబ్ నగర్ జిల్లాలో గురువారం ఉదయం చోటుచేసుకుంది విషాదం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కల్వకుర్తికి చెందిన ఆరాధ్య బాలనగర్ మండల కేంద్రంలోని బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. ఏం జరిగిందో ఏమో కానీ గురువారం గురుకుల పాఠశాలలోని తరగతి గదిలో ఆరాధ్య ఉరివేసుకుంది. ఉదయం 6:30 గంటలకు ఆరాధ్య సీలింగుకి వేలాడుతుండడాన్ని తోటి విద్యార్థినులు గమనించారు. టీచర్లను పిలుచుకు వచ్చి ఆరాధ్యను కిందకు దింపారు. ఆపై ఆసుపత్రికి తీసుకెళ్లగా పరీక్షించిన వైద్యులు.. అప్పటికే ఆమె మృతి చెందినట్లు ధ్రువీకరించారు. కాగా, ఆరాధ్య ఆత్మహత్యకు కారణాలేంటనే వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# సుప్రీంకోర్టు ఆదేశానుసారం.. ఆర్టిఐ కమిషనర్ లను నియమించాలి

- సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం..
- తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గోపీనాథ్ కట్టెకోల ఏకగ్రీవంగా ఎన్నిక..





**హైదరాబాద్, పెన్ పవర్, ఫిబ్రవరి 6:** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గోపీనాథ్ కట్టెకోలను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలని, ఆర్టిఐ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలుకోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు, ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలని అన్నారు.సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని ప్రజలతోపాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ పంచాయతి నుండి మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో సమాచారం తీసుకోవచ్చని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని దుర్వినియోగం చేయకూడదని అవసరమైన సమాచారం మేరకే ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన గోపీనాథ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెన్నెముక అయిన సమాచార హక్కు చట్టం 2005 కు సంబందించిన 4 (1) బి సంబంధించిన 17 అంశాల సమాచారం, రిజిస్టర్ 1, రిజిస్టర్ 2 న గల కాపీలను ఉచితంగా, స్వచ్ఛందంగా ప్రజలకు కోరినప్పుడు అధికారులు ఇవ్వాలని అన్నారు.మూడో వ్యక్తి సమాచారం విషయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సమాచారం అయితే సెక్షన్ 11 (1) ప్రకారంగా దరఖాస్తుదారునికి అధికారులు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇవ్వని అధికారులకు కనిష్టంగా 250 నుండి గరిష్టంగా 25 వేల వరకు జరిమానాలు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ విధిస్తారు అని అన్నారు.సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సిబిఐ, సిఐడి, కోర్టు జడ్జిమెంట్, దేశ భద్రత సమాచారం, పోలీస్ స్టేషన్ భద్రత, ఆయుధాల సమాచారాన్ని మినహాయించబడిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని బయటకు తీయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి దీపక్ కులకర్ణి,పందుల రాజు గౌడ్, కె.రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎగ్జామ్ సెంటర్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో ఇంటర్ పరీక్షల హడావుడి ప్రారంభమయింది. ప్రాక్టికల్ ఎగ్జామ్స్ మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఎగ్జామ్ సెంటర్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ప్రాక్టికల్స్ జరుగుతున్న సెంటర్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. 417 కాలేజీల్లో అద్దెకు సీసీ కెమెరాలు తీసుకున్నారు. కొన్ని కార్పొరేట్ కాలేజీల్లో ఇప్పటికే కెమెరాలు ఉన్నాయి. సీసీ కెమెరాల ఏర్పాటును వ్యతిరేకిస్తున్న కాలేజీలకు పరీక్ష కేంద్రాలు ఇవ్వడం లేదు. 90 శాతం సెంటర్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. ఎగ్జామ్ సెంటర్లను కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేస్తున్నామని చెప్పారు. థియరీ ఎగ్జామ్స్ లో కూడా సీసీ కెమెరాలు ఉంటాయని తెలిపారు. థియరీ ఎగ్జామ్స్ సమయంలో పేపర్ ఓపెన్ చేసే రూమ్ లో, సెంటర్ ఎంట్రన్స్ లో, కారిడార్ లో, గ్రౌండ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

### సర్పంచుల ఎన్నిక ఏకగ్రీవం కావాలి

## ఆ బాధ్యత ఎమ్మెల్యేలదే

**హైదరాబాద్ పెన్ పవర్:**స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. గురువారం జరిగిన సీఎల్పీ సమావేశంలో అయన మాట్లాడారు. గ్రామ పంచాయతీల ఎన్నికల్లో అత్యధిక గ్రామాలు ఏకగ్రీవం చేసే బాధ్యత ఎమ్మెల్యేలదే. శాసన సభ ఎన్నికల్లో నియోజకవర్గాల్లోని గ్రామాలకు ఇచ్చిన హామీల అమలుకు ముందడుగు వేయాలి. సీసీ రోడ్లు, గుళ్ళు,ఇతర నిర్మాణ అనుమతులు,నిధుల మంజూరు సంబంధిత మంత్రులను కలవాలి. ఎమ్మెల్యేల నియోజకవర్గాలలో బీసీలకు 42శాతం స్థానిక సంస్థల పదవులు కేటాయించే బాధ్యత ఎమ్మెల్యేలదే నని అన్నారు.

## తమ వాళ్లు అమెరికా ఎలా వెళ్లారో కూడా తెలియదంటున్న డిపోర్ట్ అయిన వారి కుటుంబ సభ్యులు

### అమృత్ సర్ లో ల్యాండైన అమెరికా ఆర్మీ విమానం

### ఇండియా చేరిన వారిలో ఒక్కొక్కరిదీ ఒక్కో కథ

### తన కూతురు అమెరికా వెళ్లిన విషయమే ఇప్పటి వరకూ తెలియదంటున్న ఓ తండ్రి

**హైదరాబాద్ పెన్ పవర్:**అమెరికాలో అక్రమంగా ఉంటున్న 104 మంది భారతీయులను ఆ దేశం తిప్పిపంపిన విషయం తెలిసిందే. ఆర్మీ విమానంలో వారిని పంజాబ్ లోని అమృత్ సర్ కు చేర్చింది. అందులో పంజాబీలతో పాటు 33 మంది గుజరాతీలు కూడా ఉన్నారు. ఇందులో ఒక్కొక్కరిదీ ఒక్కో కథ.. చాలామంది అమెరికా వెళ్లిన విషయం కూడా ఇంట్లో వాళ్లకు, గ్రామస్థులకు తెలియదని చెప్పడం గమనార్హం. ఎలా.. ఎప్పుడు.. అమెరికా వెళ్లారో తెలియదని కుటుంబ సభ్యులు చెప్పడంపై అధికారులే ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. గుజరాత్ కు చెందిన నికితా పటేల్ అనే యువతి అమెరికాకు వెళ్లిన విషయం తమకు తెలియదని ఆమె తండ్రి కానుభాయ్ పటేల్ చెప్పారు. స్నేహితులతో కలిసి యూరప్ వెళుతున్నట్లు తన కూతురు చెప్పిందని, నెల క్రితం ఇండియా నుంచి వెళ్లిందని వివరించారు. ఆమెతో చివరిసారి గత నెల 15న ఫోన్ లో మాట్లాడానని, అప్పుడు కూడా తాను అమెరికాలో ఉన్నట్లు చెప్పలేదన్నారు. ఎమ్మెస్సీ పూర్తిచేసిన నికిత ఉద్యోగం కోసం యూరప్ వెళ్లిందనే తనకు తెలుసని, అమెరికా వెనక్కి పంపిన వారిలో తన కూతురు ఉందనే విషయం మీడియా ద్వారానే తెలిసిందన్నారు. దీంతో తాను, తన కుటుంబం షాక్ కు గురయ్యామని, తన కూతురు క్షేమంగా తిరిగి వస్తే చాలని కానుభాయ్ చెప్పారు.




కేతుభాయ్ పటేల్ సూరత్ లోని తన ఫ్లాట్ అమ్మేసి ఏడాది క్రితం అమెరికా వెళ్లాడు. తాజాగా పట్టుబడి తిరిగొచ్చాడు. అతడి ఫ్లాట్ అమ్మిపెట్టిన మధ్యవర్తి మీడియాతో మాట్లాడుతూ.. ఇలా అక్రమంగా వెళ్లడం వల్ల ఇబ్బందులు తప్పవని చెప్పుకొచ్చారు. అమెరికా వెళ్లాలని అనుకుంటే కేతుభాయ్ చట్టబద్ధంగా వెళ్లి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. ఇప్పుడు కేతుభాయ్ తో పాటు ఆయన కుటుంబం మొత్తం ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఎదురైందన్నారు.అమెరికా డిపోర్ట్ చేసిన వారిలో గాంధీనగర్ కు చెందిన గోహిల్ కుటుంబం ఒకటి.. కిరణ్ సింగ్ గోహిల్ ఆయన భార్య మిట్టల్ బెన్, కొడుకు హేయాంశ్ లను అధికారులు వెనక్కి పంపించారు. ఈ కుటుంబం గత నెలలోనే అమెరికా వెళ్లడం గమనార్హం. వీరిని వెనక్కి పంపించిన విషయం మీడియా ద్వారా తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కిరణ్ సింగ్ కుటుంబం అమెరికా వెళ్లిన విషయం గ్రామంలో ఎవరికీ తెలియదని చెబుతున్నారు. కొడుకు, కోడలు, మనవడు అమెరికా ఎప్పుడు, ఎలా వెళ్లారో తమకు తెలియదని కిరణ్ సింగ్ తల్లి చెప్పారు. గడిచిన పదిహేను రోజులుగా కొడుకుతో మాట్లాడలేదని వివరించారు.

# ప్రకంపనలు పుట్టిస్తున్న చైనా ఏఐ డీప్ సీక్.. దక్షిణకొరియా నిషేధం

**హైదరాబాద్ పెన్ పవర్:**ఏఐ రంగంలో చైనాకు చెందిన చాట్ బాట్ డీప్ సీక్ పెను ప్రకంపనలు పుట్టిస్తోంది. దీని వినియోగంపై ఇప్పటికే పలు దేశాలు నిషేధం విధించాయి. తాజాగా దక్షిణకొరియా కూడా దీనిపై నిషేధం విధించింది. దక్షిణకొరియా రక్షణ, వాణిజ్య మంత్రిత్వ శాఖలు దీనిపై స్పందిస్తూ... డీప్ సీక్ వినియోగంపై పలు దేశాల నుంచి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని... తాము కూడా దాన్ని నిషేధించాలని నిర్ణయించుకున్నామని తెలిపాయి. ఇంటెలిజెన్స్ అధికారులు దీని విషయంలో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించాయి.చైనా ప్రభుత్వ రంగ టెలికాం కంపెనీతో డీప్ సీక్ కు సంబంధాలు ఉన్నాయని... కంప్యూటర్ కోడ్ ద్వారా యూజర్లకు చెందిన లాగిన్ సమాచారాన్ని ఆ టెలికాం సంస్థకు డీప్ సీక్ చేరవేస్తోందని పరిశోధకులు చెపుతున్నారు. కెనడాకు చెందిన




ఫీరుట్ సెక్యూరిటీ సంస్థ దీన్ని గుర్తించి అసోసియేట్ ప్రెస్ వార్తా సంస్థతో పంచుకుంది. ఆ తర్వాత డీప్ సీక్ కు సంబంధించిన వివరాలను స్వతంత్ర కంప్యూటర్ నిపుణులు ధ్రువీకరించారు. ఈ ఆరోపణలలో డీప్ సీక్ కానీ, చైనా మొబైల్ సంస్థ కానీ స్పందించలేదు.

ఇప్పటికే డీప్ సీక్ ను ఇటలీ, ఆస్ట్రేలియా, తైవాన్ దేశాలు నిషేధం విధించాయి. ప్రభుత్వ కంప్యూటర్లు, డివైజ్ లలో డీప్ సీక్ ను వాడటంపై ఆస్ట్రేలియా నిషేధం విధించింది. అయితే, వ్యక్తిగత డివైజులపై మాత్రం నిషేధం విధించలేదు. డీప్ సీక్ వినియోగంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. తైవాన్ కూడా ఇదే తరహా ఆదేశాలు జారీ చేసింది. దేశంలో చాట్ బాట్ ను నిషేధిస్తున్నట్టు ఇటలీ డేటా ప్రొటెక్షన్ అథారిటీ వెల్లడించింది.

# కళ్లు నెత్తికెక్కాయా రా : దిగిన.. స్కూల్ బస్సు కింద పడి నాలుగేళ్ల చిన్నారి మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:**కళ్లు నెత్తికెక్కాయా.. కళు కనిపించటం లేదా.. కళ్లు మూసుకుని డ్రైవింగ్ చేస్తున్నారా.. పిల్లలను దింపిన తర్వాత ముందూ వెనకా చూసుకోవాల్సిన బాధ్యత స్కూల్ బస్సు డ్రైవర్, అటెండర్ కు లేదా.. ఇదంతా ఎందుకు అంటారా.. హైదరాబాద్ సిటీలో జరిగిన ఘోరం అలాంటిది మరి.. 2025, ఫిబ్రవరి 6వ తేదీ సాయంత్రం జరిగిన ఈ ఘటన కన్నీళ్లు తెప్పిస్తుంది. పెద్ద అంబర్ పేటకు చెందిన రిత్విక అనే నాలుగేళ్ల చిన్నారి.. హయత్ నగర్ లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో %ాఖ+% చదువుతుంది. రోజు మాదిరిగానే గురువారం కూడా ఉదయం బస్సులోనే స్కూల్ కు వెళ్లింది. సాయంత్రం స్కూల్ అయిన తర్వాత.. స్కూల్ బస్సులో ఇంటికి వచ్చింది. ఇంటి దగ్గరకు వచ్చిన బస్సు నుంచి కిందకు దిగింది చిన్నారి రిత్విక.. బస్సు దిగిన చిన్నారి.. బస్సు నుంచి దూరంగా వెళ్లిందా లేదా.. బస్సు దగ్గరలో ఉందా.. బస్సు వెనకాల ఉందా అనే విషయాన్ని




గమనించకుండానే బస్సు డ్రైవర్.. స్కూల్ బస్సును రివర్స్ చేశాడు. దీంతో బస్సు వెనకాల ఉన్న చిన్నారి రిత్విక స్కూల్ బస్సు టైర్ల కింద పడి నలిగిపోయింది. అప్పటికి స్పృహలోకి వచ్చిన బస్సు డ్రైవర్.. అటెండర్.. ఆ వెంటనే చిన్నారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆ చిన్నారి చనిపోయింది. స్కూల్ బస్సు అంటే ఎంత జాగ్రత్తగా ఉండాలి డ్రైవర్.. ముందూ వెనకా చూసుకోవాలి కదా.. నాలుగేళ్ల చిన్నారికి ఏం తెలుసు.. బస్సు ముందుకు వెళుతుందా వెనక్కి వస్తుందా అనేది.. ఈ ఘటన స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే జరిగిందంటున్నారు స్థానికులు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు పోలీసులు.

# బిగ్ బాస్ ఫేమ్ శేఖర్ బాషాకు మరిన్ని చిక్కులు.. మహిళా కొరియోగ్రాఫర్ ఫిర్యాదు



**హైదరాబాద్ పెన్ పవర్:**టాలీవుడ్ హీరో రాజ్ తరుణ్ ప్రియురాలు లావణ్య వ్యవహారంలో బిగ్ బాస్ ఫేమ్ శేఖర్ బాషా చేసిన ఆరోపణలు అప్పట్లో చర్చనీయాంశంగా మారాయి. డబ్బు కోసమే లావణ్య ఇదంతా చేస్తోందని శేఖర్ బాషా ఆరోపించాడు. ఈ క్రమంలో శేఖర్ బాషాపై లావణ్య కేసు పెట్టింది. ఓవైపు ఇది జరుగుతుండగానే... బాషాపై మరో కేసు నమోదయింది. శేఖర్ బాషాపై మహిళా అసిస్టెంట్ కొరియాగ్రాఫర్ శ్రేష్టి వర్మ నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ పై కేసు పెట్టింది కూడా శ్రేష్టి వర్మ కావడం గమనార్హం. జానీ మాస్టర్ కేసులో విచారణ జరుగుతున్న సమయంలో తన వ్యక్తిగత కాల్ రికార్డును శేఖర్ బాషా లీక్ చేశాడని తన ఫిర్యాదులో ఆమె పేర్కొంది. తన పరువుకు భంగం కలిగేలా యూట్యూబ్ ఛానల్స్ లో మాట్లాడుతున్నాడని, అతనిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఉద్దేశపూర్వకంగానే ప్రైవేట్ కాల్స్ లీక్ చేశాడని ఎఫ్ఐఆర్ లో పేర్కొన్నారు. బీఎన్ఎస్ యాక్ట్ సెక్షన్ 79, 67, ఐటీ యాక్ట్ 72 కింద శేఖర్ బాషాపై కేసు నమోదు చేశారు.

# 48 కేంద్రాల్లో ఇంటర్మీడియట్ పరీక్షలు

## జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

**హైదరాబాద్ పెన్ పవర్:**మార్చి 01 నుంచి 20వ తేదీ వరకూ పల్నాడు జిల్లాలో 48 కేంద్రాల్లో ఇంటర్మీడియట్ రాత పరీక్షలు నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు బుధవారం వెల్లడించారు.ఎస్థానిక కలెక్టరేట్ లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 17,905 మంది ఫస్ట్ ఇయర్ విద్యార్థులు, 14,529 మంది సెకండ్ ఇయర్ విద్యార్థులు కలిపి మొత్తం 32,434 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలు రాయనున్నారన్నారు. వీరితో పాటూ మరో 2117 మంది విద్యార్థులుమార్చి 03 నుంచి 15 వరకూ ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ పరీక్షలు రాయనున్నారన్నారు. 9 కేంద్రాల్లో ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఒక హెల్త్ అసిస్టెంట్ ను అందుబాటులో ఉంచాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఏ పరీక్షా కేంద్రానికి అయినా చేరుకునే విధంగా కీలక ప్రాంతాల్లో మెడికల్ వ్యాన్లను సిద్ధంగా ఉంచాలని డీఎంహెచ్వోను ఆదేశించారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా బస్సులు నిర్వహించాలని ఆర్టీసీ ప్రతినిధులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో మురళి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి నీలావతి దేవి, డీఈవో చంద్రకళ, డీఎంహెచ్ఓ రవి, నరసరావు పేట మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన హోంగార్డుల కుటుంబానికి ఆర్థిక సహాయం....

**హైదరాబాద్ పెన్ పవర్:** విజయవాడ నగరంలో పనిచేస్తున్న హోంగార్డులలో ఎవరైనా మరణించిన లేక పదవీ విరమణ చేసిన వారు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా చేయడానికి నగరంలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే వేతనం నుండి సదరు చనిపోయిన హోంగార్డు కుటుంబాలకు లేదా పదవీ విరమణ చేసిన హోంగార్డులకు ఆర్థిక ఆసరా కల్పిస్తున్న విషయం విదితమే.

ఈ సందర్భంగా హోంగార్డ్ (హెచ్.జి. నెం 07) కె నాగేశ్వరావు విజయవాడ నగర హోంగార్డు యూనిట్ లో విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మరణించారు. అయన కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ. 5 లక్షల నగదు చెక్కును గురువారం నాడు నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు నాగేశ్వరావు భార్య కి అందజేసారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి. సి. పి. కె. జి. వి. సరిత, హోంగార్డు ఆర్.ఐ. కె.సుధాకర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత ఫోటోలు మార్ఫింగ్ చేస్తున్నారు

**హైదరాబాద్ పెన్ పవర్:**సోషల్ మీడియాలో ఎమ్మెల్సీ కవిత ఫోటోలు మార్ఫింగ్ చేసి తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ జాగృతి ఉస్మానియా యూనివర్సిటీ స్టూడెంట్ ఫెడరేషన్ హైద్రాబాద్,సైబర్ క్రైం పోలీసులకు పిర్యాదు చేసింది. తెలంగాణ జాగృతి నాయకురాలు,ఎమ్మెల్సీ కవితపై గత కొంతకాలంగా సోషల్ మీడియాలో నిజామాబాద్ ఎంపీ అరవింద్ అనుచరులు కవిత ఫోటో మార్ఫింగ్ చేసి దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఒక మహిళా పై ఇలాంటి దుష్ప్రచారం జరుగుతుందని సైబర్ క్రైం లో పిర్యాదు చేస్తే కనీసం పిర్యాదు కూడా తీసుకోకుండా పోలీసులు వివక్ష చూపిస్తున్నారని తెలంగాణ జాగృతి ఉస్మానియా యూనివర్సిటీ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకుడు గౌడెల్లి.చెంద్రశేకర్ మండిపడ్డారు. బిజెపి,కాంగ్రెస్ చీకటి ఒప్పందంతో బిఆరెస్ పై కావాలని ఇలాంటి దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.పోలీసులు ఒకే పక్షాన వ్యవహరించడం సరికాదని ఆరోపించారు.సైబర్ క్రైం లో కేసు తీసుకోకపోయిన కోర్టు ద్వారా నిందుతులపై చర్యలు తీసుకునేవిధంగా పోరాడుతామని అన్నారు.అరవింద్ ఇలాంటి చిల్లర రాజకీయాలు మనుకోకుంటే జాగృతి విద్యార్థులు నిన్ను తిరగనియకుండా అడ్డుకుంటామని చెంద్ర శేఖర్ హెచ్చరించారు.

# శేరిలింగంపల్లిలో హైడ్రా కూల్చివేతలు

**సరంగారెడ్డి పెన్ పవర్:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట రోడ్డులోని హోలిస్టిక్ ఆసుపత్రి వెనుక ప్రభుత్వ స్థలం చుట్టూ నిర్మించిన ప్రహరీని హైడ్రా అధికారులు తొలగించారు. 300ల గజాల ఇంటి స్థలం కబ్జాకు గురైందని ఓ మాజీ సైనికుడు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టిన అధికారులు దాదాపు 1253 గజాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైనట్లు తేల్చారు. దీంతో కబ్జా స్థలం చుట్టూ నిర్మించిన ప్రహరీని హైడ్రా అధికారులు జెసిబి ల సహాయంతో వాటిని తొలగించారు

## అనుమానాస్పద స్థితిలో మరో విద్యార్థిని ఆత్మహత్య



**హైదరాబాద్ పెన్ పవర్:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని శాస్త్ర ది గ్లోబల్ స్కూల్ అనే ప్రైవేట్ పాఠశాల పై నుండి దూకి నీరజ్ అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన మరువక ముందే మరో విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో ఆత్మహత్యా కు పాల్పడి మరణించింది.. మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండల కేంద్రం లోని బాలికల రెసిడెన్షియల్ వసతి గృహంలో పదవ తరగతి చదువుతున్న ఆరాధ్య అనే విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో ఉరి వేసుకుని ఆత్మహత్య కి పాల్పడింది.. ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నా తరుణం లో తాను పరీక్షల్లో ఫెయిల్ అవుతాను అనే భయం తో ఆత్మహత్యా కి పాల్పడి ఉండవచ్చని అక్కడి వారు భావిస్తున్నారు. ఆత్మహత్యా కి గల కారణాలు తెలిసేది ఉందని పోలీసులు తెలిపారు..ఈ ఘటన పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బాలానగర్ పోలీసులు తెలిపారు.బాలిక మృతదేహం షాద్ నగర్ ప్రభత్వ ఆసుపత్రి మార్చురీ లో ఉన్నట్లు తెలిపారు..

## ఈ నెల 25న శ్రీకాళహస్తికి సీఎం చంద్రబాబు

**హైదరాబాద్ పెన్ పవర్:**శ్రీకాళహస్తిలో ఫిబ్రవరి 21 నుంచి 13 రోజుల పాటు మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. 25వ తేదీన సీఎం చంద్రబాబు ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ఏటా మహాశిరాత్రికి (ఫిబ్రవరి 26) ముందు రోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇప్పటిదాకా మంత్రులు పట్టువస్త్రాలు సమర్పించేవారు. ఈసారి సీఎం హాజరుకానున్నారు.

## పత్తి కొనుగోళ్లు చేయాలని చెన్నూరు రైతుల అందోళన

**మంచిర్యాల పెన్ పవర్::** చెన్నూర్ మండలంలో సీసీఐ పత్తి కొనుగోళ్ళు చేపట్టాలని రైతులు ఆందోళన చేపట్టారు. పత్తి కొనుగోళ్ళు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి దృష్టికి రైతులు తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో మాట్లాడి వెంటనే పత్తి కొనుగోళ్ళు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు చేపడతామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

# బీసీలకు చట్టసభల్లో 50% రిజర్వేషన్ కల్పించాలి



**కరీంనగర్ పెన్ పవర్:** పార్లమెంట్ సమావేశంలో బీసీలకు 50 శాతం చట్టసభలలో రిజర్వేషన్ బిల్లు పెట్టి అమలు పరచాలని, దేశ జన గణనలో కుల గణన దేశవ్యాప్తంగా జరపాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కటికరెడ్డి బుచ్చన్న యాదవ్ మాట్లాడుతూ భారత దేశములో ప్రజలందరికీ జాతి కుల, వర్గ,లింగ వివక్ష లేకుండా సమానత్వాన్ని సమాన హక్కులను కల్పిస్తామని హామీ ఇచ్చి కేంద్రంలో సగానికి పైగా ఉన్న ప్రజల జీవన ప్రమాణాలను పెరగకుంటే ఎప్పటికీ అభివృద్ధి సాధ్యం కాదని ఆయన పేర్కొన్నారు. సామాజిక న్యాయం సమగ్ర అభివృద్ధి జరగాలంటే అన్ని రంగాల్లో సంపదలో వికేంద్రీకరణ జరగాలని దేశంలో జంతు గణనలతో పాటు అన్నింటిని లెక్కలు తీయాలని సగానికి పైగా ఉన్న బీసీ కులగణన లెక్కలు తీయమంటే కేంద్ర ప్రభుత్వనీ కుంటి సాకులుచెబుతూ సాంకేతిక లోపాలు వస్తాయని చెబుతుందని కానీ అది ఏ మాత్రం నిజం కాదని అన్నారు. బీసీ కుల గణన చేసి విద్య ఉపాధి రంగాలలో మేమెంతో మాకంత వాటా కల్పించాలని పేర్కొన్నారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో బీసీలకు 50 శాతం చట్టసభల్లో రిజర్వేషన్ బిల్లు పెట్టి అమలు పరచాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, రెండు లక్షల కోట్లతో బీసీ సంక్షేమ అభివృద్ధి కొరకు బడ్జెట్లో వెంటనే నిధులు కేటాయించి బీసీలను ఆదుకోవాలని , కుల వృత్తి పని చేసుకునే బీసీలకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, బీసీ అట్రాసిటీ చట్టాన్ని రూపొందించాలని, జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని బుచ్చన్న ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో గురువారం కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య కోశాధికారి పైడిపల్లి రాజు, నాయకులు గోదారి లక్ష్మణ్, అల్లపు రాజు, శ్రీనివాస్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 8 న మత్స్యకార మహిళల జాతీయ సదస్సు

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశ వ్యాప్తంగా మత్స్య మహిళలకు ఒకే విధంగా సంక్షేమ పథకాలు అమలు చేయాలని కేంద్ర,, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ఖర్చు చేయాలని తెలంగాణ మత్స్యకారుల మత్స్య కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పల్లెల బాలకృష్ణ ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. మత్స మహిళల జాతీయ సదస్సు కార్యక్రమాన్ని ఫిబ్రవరి 8వ తేదీన నిర్వహించనున్నట్టు బాలకృష్ణ తెలుపుతూ బ్రోచర్ను విడుదల చేశారు.

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 140 కోట్ల జనాభా కలిగిన ఈ దేశంలో మత్స్య మహిళలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి చేయూతనివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా మత్స్య మహిళలు తమ వృత్తి పనులలో అనేక సమస్యలను ఎదుర్కొంటున్న కూడా పట్టించుకోవడంలేదని దుయ్యబట్టారు. కేంద్ర బడ్జెట్లో గతంలో 24 కోట్లు నిధులను కేటాయించగా నేటి బడ్జెట్లో 1000 కోట్ల రూపాయలను కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు.

కేంద్రం ఎన్ఎఫ్డీబీ (నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డ్) ఎన్సీడీసీ (నేషనల్ కో–ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్) నీ ఎత్తివేయడం దారుణమన్నారు. అన్ని రాష్ట్రాలలో ఒకే విధంగా మత్స్య మహిళలకు ఒకే విధంగా పథకాలను అమలు చేయాలని అలాగే ఆరోగ్య భద్రత కార్డును జారీ చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# ప్రజల కళ్లకు గంతలు కట్టి తమ అధికారాన్ని కాపాడుకున్నారు

**బుజ్జగింపు రాజకీయాలకే కాంగ్రెస్ నాయకులు ప్రాధాన్యం ఇచ్చారు**

**కాంగ్రెస్ పై మండిపడ్డ ప్రధాని మోడీ**




**హైదరాబాద్ పెన్ పవర్:**సుదీర్ఘ కాలం దేశాన్ని పాలించిన కాంగ్రెస్.. ప్రజల కళ్లకు గంతలు కట్టి తమ అధికారాన్ని కాపాడుకున్నారని ప్రధాని మోడీ అన్నారు. ఆ కాలంలో మరో విధానం గురించి ఆలోచించిన పరిస్థితి లేదని.. బుజ్జగింపు రాజకీయాలకే కాంగ్రెస్ నాయకులు ప్రాధాన్యం ఇచ్చారని మండిపడ్డారు. గురువారం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం సందర్భం గా రాజ్యసభలో ప్రధాని ప్రసంగిస్తూ.. కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. సబ్ కా సాత్.. సబ్ కా వికాస్‌లో కాంగ్రెస్‌కు ఇబ్బంది ఏంటో అర్థంకావడం లేదన్నారు. దేశ ప్రజలందరికి సేవ చేసేందుకు మనం ఇక్కడున్నామని.. కానీ, ఫ్యామిలీ ఫస్ట్ అన్నదే కాంగ్రెస్ విధానమని.. నేషన్ ఫస్ట్ అనేది మా విధానమని చెప్పారు."మూడోసారి దేశ ప్రజలు మాకు అవకాశం ఇచ్చారు. ఇంతపెద్ద దేశంలో మాకు మూడోసారి అవకశం దక్కిదంటే మా అభివృద్ధిని ప్రజలు అర్థం చేసుకున్నారు. మా డెవలప్‌మెంట్ మోడల్‌ను సమర్థించారు. మా హయాంలో సమయమంతా దేశ ప్రజల ప్రగతి కోసం వినియోగిస్తున్నాం.కేవలం అర్హులకే లబ్ధి చేకూరేలా పథకాలను రూపొందించి అమలు చేస్తున్నాం. పదేళ్లలో సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ మార్పును గమనిస్తున్నాం. ఎస్సీ, ఎస్టీలను బలోపేతం చేస్తున్నాం. ఓబీసీలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇవ్వలేదు. మేం వచ్చాక ఓబీసీల డిమాండ్‌ను నెరవేర్చాం. దేశంలో దివ్యాంగుల గురించి మిషన్ మోడ్‌లో పనిచేస్తున్నాం. దివ్యాంగుల కోసం ఎన్నో రకాల పథకాలు చేపట్టాం. ట్రాన్స్‌జండర్స్ గౌరవంతో బతికేలా చర్యలు తీసుకున్నాం" అని ప్రధాని మోడీ పేర్కొన్నారు.

# బీ.సీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువును పొడిగించాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు పొడిగించి అర్హత కలిగిన నిరుద్యోగ యువతకు సబ్సిడీ బ్యాంకు రుణాలు ఇవ్వాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మండల ప్రధాన కార్యదర్శి ఎం. రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మండల ప్రతినిధి బృందం గురువారం ఎంపీడీవో సూర్యనారాయణ ను కలిసి మెమోరాండం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మండలంలో నిరుద్యోగ యువతీ, యువకులు వందల సంఖ్యలో ఉన్నారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన బీసీ కార్పొరేషన్ రుణాల ప్రక్రియలో భాగంగా గడువును ఈ నెల ఏడవ తారీకు ప్రకటించడం జరిగిందన్నారు. కానీ తక్కువ సమయం కేటాయించడం వలన కుల ధ్రువీకరణ పత్రం పొందేందుకు మండల తాసిల్దార్ గారు అందుబాటులో లేకపోవడం వలన ఆలస్యం కావడం జరుగుతుందన్నారు. కనుక బీసీ కులాల నిరుద్యోగ యువతీ యువకుల ఉపాధి అవకాశాలు కల్పించే దిశలో భాగంగా తక్షణమే గడువు తేదీని పొడిగించి అర్హత కలిగిన బీసీ కులాల నిరుద్యోగ యువతీ యువకులకు బ్యాంకు నందు సబ్సిడీ రుణాలు మంజూరు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. మండలంలో వందల సంఖ్యలో నిరుద్యోగులు ఉపాధి లేక సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్లి చాలీచాలని బతుకులు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా బ్యాంకు నందు సబ్సిడీ రుణాలు మంజూరు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని వారు తెలిపారు. ఈ నెల ఏడవ తారీఖున చివరి తేదీగా ప్రకటించిన బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువును పొడిగించి మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల నాయకులు భూపేష్, వీరాంజనేయులు, మహబూబ్ బాషా, నరేష్, నరసింహ, శంకర్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్. శ్రీనివాస్ సూచించారు.గురువారం కోరుట్ల ఏరియా ఆసుపత్రిలోని సంపూర్ణ సురక్ష కేంద్రం (టి.సాక్స్) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు సిబ్బందికి ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సునీత రాణీ, ఆర్ఎంవో వినోద్ కుమార్,డాక్టర్ శృతి లయ, డాక్టర్ శివాణీ లు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సుమారు 150 మంది మున్సిపల్ కార్మికుల తోపాటు సిబ్బందికి హెచ్ఐవి, హెపటైటిస్ "బి"మరియు "సీ", సిఫిలిస్, లిపిడ్ ప్రొఫైల్, బ్లడ్ షుగర్, లివర్ ఫంక్షన్ టెస్ట్, హెచ్ బి ఏ వన్ సీ, రీనల్ ఫంక్షన్ టెస్ట్, తదితర రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్. శ్రీనివాస్, ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సునీత రాణీ, మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో చాలామంది బిజీగా అయిపోయి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపడం లేదన్నారు ఫలితంగా తక్కువ వయసులోనే బీపీ షుగర్, హార్ట్ ఎటాక్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. నిత్యం వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చనని హితవు పలికారు. సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు .ఆరోగ్య నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. 30 ఏళ్ల పై బడిన ప్రతి ఒక్కరూ షుగర్, బీపీ, లిపిడ్ ప్రొఫైల్స్ పరీక్షలను క్రమం తప్పకుండా చేయించుకోవాలన్నారు. టీ -హబ్ ద్వారా అన్ని పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలోఐసిటిసి కౌన్సిలర్ మల్లికార్జున్, ఎస్ ఎస్ కె మేనేజర్ సంతోష్, ఫార్మసిస్ట్, ప్రవాళిక,ల్యాబ్ టెక్నీషియన్ సాజీద్ అలి,శ్రీధర్, నజీబ్,చేతన ఆర్గనైజేషన్ పిడి. శివకుమార్, వైఆర్జీకే స్వచ్ఛంద సంస్థ సభ్యులు అనూష,రమ్య, టీబీ యూనిట్ సిబ్బంది రియాజ్,ఇమ్రాన్, ఏఎన్,ఎంలు, ఆశలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వెనుకబడిన వర్గాలు విద్యనభ్యసించాలి




**హైదరాబాద్ పెన్ పవర్:**ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు విద్యనభ్యసించినప్పుడే రాజ్యాధికారం వైపు అడుగులేసేందుకు అవకాశం దొరుకుతుందని తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, జాతీయ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ సభ్యులు, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అభిప్రాయపడ్డారు. ఫలితంగా రాజ్యాంగ ఫలాలు అందుకునేందుకు అవకాశం దొరుకుతుందన్నారు. జనాభా ప్రాతిపది కన బీసీలకు పార్లమెంటులో ప్రాధాన్యత కల్పించాలి× అనే అంశంపై గురువారం ఢిల్లీలోని ఆంధ్ర భవన్లో జరిగిన నేషనల్ బీసీ సెమినార్ లో బిసి సంఘం నేతలతో కలిసి ఆయన పాల్గొన్నా రు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ... తమ హక్కులు, ప్రయోజనాల సాధన కోసం అన్ని సామాజిక వర్గాలు పోరాటం చేయడంలో తప్పు లేదని.., అది రాజ్యాంగం కల్పించిన హక్కు అని చెప్పిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ.., విద్యుతోనే వాటిని సహకారం చేసుకోవచ్చునని చెప్పారు. దేశంలోని అన్ని వనరుల పై వెనుకబడిన వర్గాలకు హక్కు ఉందనీ.., ఐక్యతతోనే వాటిని సాధించుకోవచ్చని ఆయన తెలిపారు. పార్లమెంటులో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని చేస్తున్న పోరాటాన్ని భారత ప్రభుత్వం తప్పక గుర్తిస్తుందని.., బీసీలకు సముచిత స్థానాన్ని కల్పిస్తుందని తాను ఆశిస్తున్నట్లు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం బీసీలకు సముచిత స్థానం కల్పించడమే కాకుండా.., వారికి అండగా నిలుస్తుందని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు వెల్లడించారు.

## సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా యుజిసి నూతన నిబంధనలు



**హైదరాబాద్ పెన్ పవర్:** యుజిసి నూతన మార్గదర్శకాలపై అభిప్రాయాలను నివేదించామని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ తెలిపారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా యుజిసి నూతన నిబంధనలు ఉన్నాయని మండిపడ్డారు. ఢిల్లీలో కేంద్రమంత్రి ధర్మేంద్రప్రధాన్ తో కెటిఆర్ సమావేశమయ్యారు. అనంతరం కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. సెర్చ్ కమిటీల బాధ్యతను గవర్నర్ కు అప్పగించేలా నిబంధనలు రూపొందించాలని డిమాండ్ చేశారు. గవర్నర్ల ద్వారా వర్సిటీలను కేంద్రం అధీనంలోకి తీసుకోవాలనుకోవడం మంచిది కాదని హితవు పలికారు. నూతన నిబంధనల వల్ల ఎస్సీ, ఎస్టీ, ఓబిసి విద్యార్థులకు అన్యాయం జరిగిందని కెటిఆర్ బాధను వ్యక్తం చేశారు. యూజిసి నిబంధనలపై అభ్యంతరాలను 6 పేజీలతో నివేదిక ఇచ్చామని స్పష్టం చేశారు. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయం తీసుకోవద్దని విన్నవించామన్నారు. ఎన్ హెచ్- 365 బి రహదారిని పొడిగించాలని గడ్కరీని కోరామని, సిరిసిల్ల నుంచి కోరుట్ల వరకు ఎన్ హెచ్-360 బి రహదారిని పొడిగించాలని వినతులు ఇచ్చామని కెటిఆర్ పేర్కొన్నారు.

## రోడ్డు భద్రత అందరి బాధ్యత....

**ప్రిన్సిపాల్ భరత్ కుమార్...**

**హైదరాబాద్ పెన్ పవర్:**రోడ్డు భద్రత అందరి బాధ్యత అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భరత్ కుమార్ నాయక్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకు వ్యాలీ జాతీయ సేవా పథకం, నెహ్రూ యువజన కేంద్రం వారి ఆధ్వర్యంలో రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ నేటి యువత ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా ప్రయాణాలు చేస్తున్నారని, దీనివలన ప్రాణాలు కోల్పోతున్నారని కాబట్టి సమాజంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి వారి ప్రాణాలను కాపాడుకుంటూ ఎదుటివారి ప్రాణాలను కూడా రక్షించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు లచ్చన్న, గణేష్, రాజు, సోంబాబు, అప్పారావు, అంబిక, భవాని, ఎన్ఎస్ఎస్పిఒ లు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎడ్సెట్ షెడ్యూల్ విడుదల..

## జూన్ 1న ఈ పరీక్ష

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ఎడ్సెట్ షెడ్యూల్ విడుదల అయ్యింది. గురువారం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఎడ్?సెట్ షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 10న ఎడ్సెట్ నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు వెల్లడించింది.ఇక, మార్చి 12 నుంచి మే 13వ తేదీ వరకు అభ్యర్థుల నుంచి ఎడ్సెట్ దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపింది. జూన్ 1న ఈ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో ఎడ్సెట్ పరీక్ష జరగనున్నట్లు ఉన్నత విద్యా మండలి తెలిపింది.

**పీఈ సెట్ షెడ్యూల్:**

ఎడ్సెట్ షెడ్యూల్ తోపాటు పీఈ సెట్ షెడ్యూల్ కూడా విడుదల చేసింది రాష్ట్ర ఉన్నత విద్యా మండలి. మార్చి 12న నోటిఫికేషన్ జారీ చేయనుంది. మార్చి 15 నుంచి మే 24 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపింది. లేట్ ఫీజుతో మే 30 వరకు ఆన్లైన్ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. జూన్ 11 నుంచి 14 వరకు పీఈ సెట్ పరీక్షలు జరగనున్నాయి.

# రోజ్ డే స్పెషల్.. ఎవరికి ఏ రంగు గులాబీ ఇవ్వాలో తెలుసుకోండి




**హైదరాబాద్ పెన్ పవర్:**వచ్చేసిందమ్మా.. వచ్చేసింది.. ప్రేమికుల అతి పెద్ద పండగ.. 'వాలెంటైన్స్ డే '. ఇక ఆగేది లేదు. ప్రపోజ్ చేయాలనుకున్న వాళ్లు చేసేయొచ్చు. ఆల్రెడీ ప్రేమలో ఉన్న వాళ్లు.. తమ బంధాన్ని మరో మెట్టు ఎక్కించొచ్చు. నిజానికి ఫిబ్రవరి 14వ తేదీని ప్రేమికుల రోజుగా చెప్పుకుంటున్నప్పటికీ, 'వాలెంటైన్స్ వీక్' పేరిట వారం రోజులు ముందుగానే ప్రేమ పక్షుల సందడి మొదలవుతుంది. రోజ్ డే, ప్రపోజ్ డే, చాక్లెట్ డే, టెడ్డీ డే, ప్రామిస్ డే, హగ్ డే, కిస్ డే, వాలెంటైన్స్ డే.. రూపంలో రాబోవు ఏడు రోజులు లవర్స్ ముచ్చట్లు ఉంటాయి. రోజుకో బహుమతితో.. మనసిచ్చిన వారిని ఆశ్చర్యపరచడమే.. ఈ వాలెంటైన్స్ వీక్ స్పెషాలిటీ.శుక్రవారం(ఫిబ్రవరి 07).. రోజ్ డే. అంటే, ఆరోజు ప్రియురాలికి లేదా ప్రియుడికి గులాబీ ఇచ్చి తమ ప్రేమను వ్యక్తపరచడం. అలా అని ఏ రంగు పడితే ఆ రంగు గులాబీ ఇచ్చారంటే.. మీరు కష్టాలు కొనితెచ్చుకున్నట్టే. మీది ప్రేమో.. స్నేహమో.. అమాయకత్వమే తెలియక అవతలి వారు జుట్టు పీక్కుంటారు. ఎందుకంటే, ఒక్కో రంగు గులాబీకి ఒక్కో అర్థం ఉంటుంది. ఆ అర్థం ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**ఎర్ర గులాబీ.. నిజమైన ప్రేమకు చిహ్నం**

ఎరుపు రంగు ప్రేమకు చిహ్నం. ఎదుటి వారి మీద మీకున్న ఇష్టాన్ని సూచిస్తుంది. కావున.. ప్రేమను వ్యక్తపరచాలనుకునే వారు ఎర్ర గులాబీ ఇవ్వండి. అంతేకాదు, ఇది రొమాంటిక్ హావభావాలకు ఒక క్లాసిక్ ఎంపిక. మీలో దాగున్న లోతైన ప్రేమను, అభిరుచిని మీరు ఇష్టపడే వారికి తెలియజేస్తాయి.

**పింక్ రోజ్.. ప్రశంస, కృతజ్ఞత**

వీటిని రాణి రంగు గులాబీ అని కూడా అంటుంటారు. పింక్ గులాబీలు.. ప్రశంసలు, కృతజ్ఞతను సూచిస్తాయి. అంటే, ఎవరినైనా అభినందించటానికి లేదా థాంక్స్ చెప్పటానికి వీటిని ఎక్కువగా ఇస్తుంటారు. మీకు బాగా ఇష్టమైన వారి పట్ల మీకున్న గ్రాటిట్యూడ్, వారిపై మీకున్న ఆప్యాయతని తెలియపరచటానికి ఇవి పర్ఫెక్ట్ అని చెప్పుకోవాలి.

**పసుపు గులాబీ.. స్నేహం**

పసుపు గులాబీ.. స్నేహానికి చిహ్నం. ఈ రంగు గులాబీలను ఎక్కువగా స్నేహితులు ఒకరికొకరు ఇచ్చుకుంటారు. పసుపు రంగు స్నేహితుల మధ్య ఉన్న బంధాన్ని, ఆనందాన్ని సూచిస్తుంది. స్నేహానికి ఇవి ప్రతీక కనుక.. ప్రేమించే వారికి ఎల్లో రోజ్ ఇవ్వడం సరైనది కాదు. స్నేహం ముసుగులో ప్రేమన్న అపార్థాలు దారితీస్తాయి.

**తెల్ల గులాబీ.. స్వచ్ఛత, అమాయకత్వం**

రంగుకు తగ్గట్టే.. తెలుపు గులాబీ స్వచ్ఛతకి మారుపేరు. కొత్త బంధాన్ని, జీవితంలో కొత్త పరిచయాలకు గుర్తుగా వీటిని ఇస్తుంటారు. అంతేకాదు, తెల్ల గులాబీ.. మీ అమాయకత్వాన్ని ఎదుటి వారికి తెలియజేస్తుందట. ఇంకెందుకు ఆలస్యం.. కలికాలంలో ఈ రకం పూలకే అమ్మాయి పడుతున్నారు. సందేహమే అక్కర్లేదు. ఎదుటి వారి చేతిలో పెట్టేయచ్చు.

**ఆరంజ్ గులాబీ.. ఉత్సాహం, కోరిక**

మీ ఉత్సాహాన్ని, అభిరుచిని వ్యక్తపరచాలనుకుంటే.. నారింజ గులాబీలు సరైన ఎంపిక. ఎదుటి వారి పట్ల మీకున్న గాఢ ప్రేమను తెలియజేస్తాయి.

**లావెండర్ రోజ్.. తొలి చూపులోనే ప్రేమ**

లావెండర్ గులాబీ ఇవ్వడం చాలా అరుదు. లవ్ అట్ ఫస్ట్ సైట్(మిమ్మల్ని చూడగానే పడిపోయాను) అని చెప్పాల్సి వస్తే.. ఈ రంగును ఎంచుకోండి. లావెండర్ రంగు మీ సున్నితత్వాన్ని ఎదుటి వారికి తెలియజేస్తుంది. కాకపోతే, ఈమధ్య ఫ్లర్టింగ్ అనే పదం బాగా వినిపిస్తోంది. తొలి చూపులోనే పడిపోయా అని చెప్తే.. ఎదుటి వారు నమ్మకపోవచ్చు. ఈ ప్రయోగం దెబ్బకొట్టొచ్చు.

**పీచ్ గులాబీ.. ఎదుటి వారి మంచి కోసం**

ఈ రంగు గులాబీలను ఎదుటి వారికీ మంచి జరగాలి అన్న గొప్ప ఉద్దేశంతో ఇస్తుంటారు. పీచ్ కలర్.. ఇతరుల పట్ల మీకున్న సానుభూతి, వినయాన్ని తెలియజేస్తుంది. ఈ రంగు ఎమోషన్‌ని కూడా సూచిస్తుంది. కాబట్టి.. ఎటువంటి సందేహాలు లేకుండా మీ పార్టనర్‌కి పీచ్ రంగు గులాబీ ఇవ్వొచ్చు.

# ఏకగ్రీవాలకు ప్రాధన్యం ఇవ్వండి - సీఎం రేవంత్

**హైదరాబాద్ పెన్ పవర్:**



స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ పార్టీ పక్కా వ్యూహాన్ని సిద్ధం చేసుకుంటోంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం అయ్యారు. కులగణనతో పాటు పలు పథకాలు అమలు చేస్తున్నందున అన్నింటినీ ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలన్నారు. రెండు వారాల్లో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున అందులో ప్రజల్లోనే.. గ్రామాల్లో ఉండాలని సూచించారు. స్థానిక ఎన్నికల్లో అత్యధికం ఏకగ్రీవం అయ్యేలా చూసుకోవాలని ఎమ్మెల్యేలకు రేవంత్ రెడ్డి సూచించారు.గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులు ఉంటే సీసీరోడ్లు, ఆలయాలు , ఇతర పనులకు సంబంధించి నిధుల కోసం సంబంధిత మంత్రుల్ని కలవాలని సూచించారు. కులగనన చట్టబద్ధం అయినా అవకపోయినా. నియోజకవర్గ స్థాయిలో నలభై రెండు శాతం పదవులు బీసీలకు కేటాయించేలా బాధ్యతను ఎమ్మెల్యేలు తీసుకోవాలన్నారు. పార్టీలో చేరిన వారితో కలిసి పని చేయాలని.. సమన్వయం తెచ్చుకోవాలని సూచించారు. కులగణన, ఎస్సీ వర్గీకరణను ఆయా వర్గాల్లో విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రయత్నించాలని సూచించారు. ఓ భారీ బహిరంగసభను కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు. స్థానిక ఎన్నికలు ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తున్నాయి. కులగణన చేసి బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని అనుకున్నారు. అయితే రాజ్యాంగపరమైన చిక్కులు ఉండటం వల్ల కులగణన ఆధారంగా రిజర్వేషన్ల చట్టం చేయడం సాధ్యం కాదు. అందుకే రేవంత్ రెడ్డి రాజకీయంగా రిజర్వేషన్లు ఇద్దామని సవాల్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఇతర పార్టీలు ఇంకా స్పందించలేదు. ఖచ్చితంగా రిజర్వేషన్లు ఇస్తామన్నారు కాబట్టి చట్టబద్దంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఎస్సీ వర్గీకరణ కూడా పూర్తి చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు చేయడంతో.. ఇక వర్గీకరణ ఆధారంగా ఉద్యోగ ప్రకటనలిస్తామని ప్రభుత్వం చెబుతోంది. మొత్తం గా స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించేలా అటు కుల సమీకరణాలు.ఇటు రాజకీయ సమీకరణాలను కూడా చూసుకుని రేవంత్ రెడ్డి రంగంలోకి దిగుతున్నారు. అసంతృప్తి ఉన్న ఎమ్మెల్యేలను కూడా బహిరంగంగా మాట్లాడకుండా ట్యూన్ చేసుకుంటున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీకి చెందిన వారంతా పూర్తిగా ఎన్నికల మూడ్ లోనే ఉండనున్నారు. ఈ నెలలోనే ప్రాదేశిక, స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తి చేసే అవకాశం ఉంది. పలువురు ఎమ్మెల్యేలు దుమ్మా

తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందు హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సీఎల్పీ సమావేశమైంది. సీఎం, ఎమ్మెల్యేల ముఖాముఖిగా జరుగుతోన్న ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జీ దీప దాస్‌మున్షీ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ భేటీలో పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు రాబోయే ఎన్నికల్లో కార్యాచరణపై సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. పార్టీ అంతర్గత వ్యవహారాలతో పాటు బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణపైనా చర్చిస్తున్నారు.ఈ రెండు చరిత్రాత్మక నిర్ణయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేస్తున్నారు. బడ్జెట్ ప్రాధాన్యాలు, పార్టీ సంస్థాగత నిర్మాణం తదితర అంశాలపైనా కూడా చర్చ జరగనుంది. ఎస్సీ వర్గీకరణ అమలు, స్థానిక సంస్థల్లో 42శాతం సీట్లు ఇస్తామనే హామీపై ఎలా ముందుకెళ్లాలనే అంశంపై సీఎం సహ పార్టీ పెద్దలు దిశానిర్దేశం చేస్తారని తెలుస్తోంది.రాష్ట్రంలో రెండు భారీ బహిరంగ సమావేశాలు పెట్టాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఈ సభలకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో పాటు, పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని కూడా ఆహ్వానించాలని నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఇప్పటికే వీటిపై ఫిబ్రవరి 1న సీఎం, పలువురు మంత్రులతో సమావేశమై అనేక అంశాలపై చర్చించారు.మధ్య కాలంలో కొందరు ఎమ్మెల్యేలు మంత్రుల శైలి చర్చనీయాంశమవుతోంది. నాలుగు గోడల మధ్య పరిష్కరించుకోవాల్సిన సమస్యలు బయటికి రావడం నష్టం చేకూరుస్తుందని పార్టీ నాయకత్వం భావిస్తోంది. ఈ పరిణామాలతో అందరినీ ఏకతాటిపైకి తెచ్చేందుకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎం రేవంత్‌రెడ్డి తాజాగా సమావేశం అయ్యారనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. జిల్లాల వారీగా ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జి మంత్రులతో మాట్లాడి సమన్వయం పెరిగేలా సీఎం దిశానిర్దేశం చేస్తున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి.పార్టీ ఫిరాయించిన పది మంది ఎమ్మెల్యేలు సైతం తాజా సీఎల్పీ సమావేశానికి హాజరు కావాలని అధికారులు ఆహ్వానం పంపారు. అయినప్పటికీ వారు చివరి నిమిషంలోనూ భేటీకి హాజరు కాలేదు. పార్టీ ఫిరాయింపులకు సంబంధించిన కేసు ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఇంకా విచారణలోనే ఉండడంతోనే వారు గైర్హాజరైనట్టు తెలుస్తోంది. అంతకుముందు మీడియాతో మాట్లాడిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.. ఇది అత్యంత కీలకమైన శాసనసభాపక్ష సమావేశమని చెప్పారు. కులగణన, ఎస్సీ వర్గీకరణపై సీఎం కీలక సూచనలు చేస్తారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎమ్మెల్యేలకే బాధ్యతలు ఇచ్చారని చెప్పారు.

**ఢిల్లీకి వెళ్లనున్న సీఎం**

సీఎల్పీ మీటింగ్ తర్వాత సాయంత్రం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీకి వెళ్లారు. వీరితో పాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వెళ్లనున్నారు. ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో సమావేశంకానున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ వర్గీకరణ, కులగణనపై అధిష్టానానికి వివరించనున్నారు. వీటితోపాటు కాంగ్రెస్ ప్లాన్ చేసిన రెండు భారీ సభలకు ఆయన్ని ఆహ్వానించనున్నట్టు సమాచారం. బీసీ జనసభ, ఎస్సీ జనసభ అనే పేర్లతో ఈ 2 భేటీలను నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇకపోతే 2 రోజులపాటు ఢిల్లీలోనే ఉండనున్న సీఎం.. పలు కీలక అంశాలపై పార్టీ పెద్దలతో చర్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.